కమనీయం.. వేంకటేశ్వరుడి కల్యాణం


వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు


కోలాటం బృందం సభ్యులను అభినందిస్తున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

కామారెడ్డి రూరల్: పట్టణ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం సోమవారం కనుల పండువగా నిర్వహించారు. మంగళవాయిద్యాల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపు చేపట్టారు. ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదపండితులు రవికాంత్‌చారి, ప్రసాద్‌శర్మ, వేణుగోపాల్ శర్మ, వంశీశర్మ, సోమదత్త శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విష్వక్సేనపూజ, వాసుదేవ పూజ, పుణ్యాహవచనం, వెంకటాచల మహాత్మ్యం పారాయణం, విద్య ప్రపంచ పారాయణం, మహా కుంబ స్థాపన, అగ్ని ప్రతిష్ట, మహాపూర్ణాహుతి, మంగళశాసనం, మహాదాశీర్వచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం


కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కొమిరెడ్డి పెద్ద నారాయణ, బండారి యాదవరెడ్డి, తేలు ఆంజనేయులు, బండారి రాజిరెడ్డి, శేరోళ్ల నారాయణ, బండారి రాంరెడ్డి, బండారి లింగారెడ్డి, తేలు నారాయణ, సోమశేఖర్, ప్రభాకర్, పెద్ద భూంరెడ్డి, గొల్ల అర్జున్, కమ్మరి శంకరయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి రూ. 10 లక్షలు

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రహరీగోడ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పేర్కొన్నారు. ఆలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గాంధీ విగ్రహం నుంచి దేవాలయం వరకు బీటీ రోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, ఏఎంసీ చైర్మన్ పిప్పిరి వెంకటి, వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్, కౌన్సిలర్లు సుగుణ, కాసర్ల శ్రీనివాస్, పోలీస్ క్రిష్ణాజీరావు, కాసర్ల గోదావరి, ఉరుదొండ వనిత, పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు కొమిరెడ్డి పెద్ద నారాయణ, బండారి యాదవ రెడ్డి, బండారి రాంరెడ్డి, కాశయ్య, మంచాల లింగం, గంగుల నర్సారెడ్డి, బాగయ్య, తోట సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల వద్ద బోర్డుల ఏర్పాటు

- మండల సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ ఆనంద్

రామారెడ్డి: మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ ఆనంద్ వెల్లడించారు. సోమవారం ఎంపీపీ దశరథ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ ఎన్ని సమావేశాలు నిర్వహిస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్‌అండ్‌బీ, మిషన్ భగీరథ, విద్యాశాఖలకు సంబంధించిన అంశాలపై వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని తాను సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి చెబుతున్నా సమస్య పరిష్కరించలేదని గోకుల్ తండా సర్పంచ్ లలిత తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యుత్, పాఠశాల గదుల కొరత తదితర సమస్యలపై పలుమార్లు ప్రస్తావించినా ప్రయోజనం లేకుండా పోతోందని పోసానిపేట సర్పంచ్ మహేందర్‌రెడ్డి, భట్టుతండా సర్పంచ్ రెడ్డి రాతుల, రామారెడ్డి సర్పంచ్ దండబోయిన సంజీవ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, ఎంపీవో సవిత, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, గర్గుల్ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ ఆనంద్

రసవత్తరంగా కుస్తీ పోటీలు

లింగంపేట: అయిలాపూర్ దుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. టెంకాయ కుస్తీ నుంచి వెండి కడెం కుస్తీ వరకు పోటీలు నిర్వహించి విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్, రాములు, పోచయ్య, మల్లయ్య పాల్గొన్నారు.


విజేతకు బహుమతి అందజేస్తున్న స్థానికులు

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి

భిక్కనూరు: మండలంలోని ఎంఎస్ఎన్ కెమికల్ ఫ్యాక్టరీ వల్ల ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని, ఆరోగ్యాలను కాపాడేలా తగు చర్యలు తీసుకోవాలని కాచాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీ ద్వారా విడుదలవుతున్న వ్యర్థాల వల్ల కలిగే నష్టాలకు సంబంధించిన ల్యాబ్ రిపోర్టును కలెక్టర్‌కు అందజేశారు. వీడీసీ అధ్యక్షుడు మద్రి మైపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీంరెడ్డి, స్థానికులు నర్సింగ్‌రావు, దశరథం, సింగం శ్రీనివాస్, సంపత్‌రెడ్డి కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

న్యాయం కోసం ప్రజలందరూ ఏకం కావాలి

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కలుషిత వాయువును నిరోధించేందుకు వీలుగా న్యాయం జరగాలంటే చుట్టు పక్కల గ్రామాల్లోని ప్రజలందరూ ఏకం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంజీ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. సోమవారం కాచాపూర్‌లో ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న నిరసన దీక్షకు ఎంజీ వేణుగోపాల్‌గౌడ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బల్ల శ్రీనివాస్, రమేశ్, నరేందర్, మహేందర్, రాములు, జంగంపల్లి నర్సింలు, భాను పాల్గొన్నారు.


ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కాచాపూర్ వీడీసీ సభ్యులు

15 నుంచి సీఎం కప్ పోటీలు

సాక్షి, నెట్‌వర్క్: సీఎం కప్ పోటీలు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర పోటీల్లో పాల్గొనే వారు మండల పరిషత్ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సోమవారం తాడ్వాయిలో వైస్ ఎంపీపీ నర్సింలు, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో రాజ్‌వీర్, ఎస్సై ఆంజనేయులు, భిక్కనూరులో ఎంపీవో ప్రవీణ్‌కుమార్, దోమకొండలో ఎంపీపీ కానుగంటి శారద, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీవో తిరుపతిరెడ్డి, సర్పంచ్ నల్లపు అంజలి సమావేశం నిర్వహించారు. అదేవిధంగా లింగంపేటలో ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, నిజాంసాగర్ ఎంపీపీ యశోద నీలుపటేల్, తహసీల్దార్ గణేష్, ఎంపీడీవో నరేశ్, ఎంపీవో యాదగిరి, నాగిరెడ్డిపేటలో ఎంపీపీ రాజ్‌దాస్, తహసీల్దార్ సయీద్ అహ్మద్ మస్రూర్, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, ఎస్సై ఆంజనేయులు, రాజంపేటలో ఎంపీపీ లింగాల స్వరూప, తహసీల్దార్ శాంత, ఎస్సై రాజు, ఎంపీవో రఘురాం, నస్రుల్లాబాద్‌లో ఎంపీపీ పాల్త్య విఠల్, ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంపీవో రాము, బీర్కూర్‌లో ఎంపీపీ తిలకేశ్వర రఘు, తహసీల్దార్ రాజు, జెడ్పీటీసీ స్వరూప, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో భాను ప్రసాద్ పోటీల నిర్వహణపై చర్చించారు. ఎల్లారెడ్డిలో 14 నుంచి 16వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తామని ఎంపీవో ప్రకాష్ తెలిపారు.


తాడ్వాయి: సమావేశమైన వైస్ ఎంపీపీ నర్సింలు, అధికారులు


దోమకొండలో ఎంపీపీ కానుగంటి శారద..


నిజాంసాగర్‌లో ఎంపీపీ యశోద..

ఉద్యోగులను రోడ్డున పడేస్తున్న ప్రభుత్వం

కామారెడ్డి టౌన్: కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడమే కాకుండా ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులను సైతం ప్రభుత్వం రోడ్డున పడేస్తోందని వైఎస్సార్‌టీపీ కామారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి నీలం రమేష్ ఆరోపించారు. ఆర్డీవో కార్యాలయం ముందు చేపడుతున్న వీవోఏల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు చేపడుతున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం సుధాకర్, పట్టణ అధ్యక్షుడు తాహేర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నీలం రమేష్

వ్యవసాయశాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలి


మాట్లాడుతున్న సింగిల్‌విండో చైర్మన్ కపిల్‌రెడ్డి

తాడ్వాయి: వ్యవసాయశాఖకు చెందిన సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని సింగిల్‌విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అన్నారు. స్థానిక సింగివిండో కార్యాలయంలో సోమవారం వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. త్వరలోనే గ్రామాల్లో మక్కలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నగేష్, వైస్ చైర్మన్ ధర్మారెడ్డి, డైరెక్టర్లు మోహన్‌రెడ్డి, నర్సిములు, బాపురావు, గణేష్, కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

బస్సులో మరచిపోయిన నగదు బ్యాగు అందజేత

కామారెడ్డి టౌన్: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మరిచిపోయిన నగదును ఆర్టీసీ అధికారులు కామారెడ్డికి చెందిన వీరబ్రహ్మం అనే వ్యక్తికి అప్పగించారు. ఈనెల 4న ఆయన సూపర్ లగ్జరీ బస్సులో కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వెళ్లిన ఆయన హడావుడిగా బ్యాగును బస్సులోనే మరచిపోయి జేబీఎస్‌లో దిగిపోయాడు. డ్రైవర్ సాయన్న ఆ బ్యాగును కామారెడ్డి డిపో అధికారులకు సమాచారం ఇచ్చి పోలీసులకు అప్పగించారు. విచారణ అనంతరం సోమవారం బ్యాగుతో పాటు అందులో ఉన్న నగదు రూ. 37,500లు డీపో మేనేజర్ లక్కు మల్లేశం ఆయనకు అప్పగించారు. నిజాయితీ చూపించిన డ్రైవర్ సాయన్నను అభినందించారు.


నగదును అందజేస్తున్న డీఎం లక్కు మల్లేశం

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


రాఘవపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవాపూర్, తిమ్మకపల్లి గ్రామాల్లో ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు సోమవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు కదిరె సాగర్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఏఎంసీ చైర్మన్ పిప్పిరి వెంకట్, జడ్పీటీసీ చిదుర రమాదేవి, ఉప సర్పంచ్‌లు తుకారాం, ప్రశాంత్, ఏఈవో బాలకిషన్, సొసైటీ డైరెక్టర్ గంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బంజపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

నిజాంసాగర్: మండల కేంద్రంలోని బంజపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ నారాయణ తనిఖీ చేశారు. వర్షానికి తడిసి ఆరబెట్టిన ధాన్యాన్ని తూకాలు వేయాలని రైతులకు సూచించారు.

ప్రభుత్వం దిగొచ్చేవరకు సమ్మె


కామారెడ్డిలో ఆందోళన చేస్తున్న జేపీఎస్‌లు


నిజాంసాగర్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్‌లు) సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తూ రోజు రోజుకు ఉధృతం చేస్తున్నారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా మండల పరిషత్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని వెల్లడించారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి


దోమకొండలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దోమకొండ: కాంగ్రెస్ పార్టీ నాయకుడు సార్ల రాజుపై హత్యహత్యానికి పాల్పడిన బీజేపీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దోమకొండలో కాంగ్రెస్ నాయకలు ధర్నా నిర్వహించారు. గతంలో బీజేవైఎం మండల అధ్యక్షుడుగా ఉన్న సార్ల రాజు ఇటీవల కాంగ్రెస్‌లో చేరడాన్ని జీర్ణించుకోలేక దాడులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. బీబీపేట ఎస్సై రాజు, దోమకొండ ఏఎస్సై చారి తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, సుతారి రమేష్, బీంరెడ్డి, అబ్రబోయిన రాజు, జనగామ సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా మంజూరు పత్రాల అందజేత


పిట్లంలో రైతు బీమా మంజూరు పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు విజయ్

పిట్లం: మండలంలోని కారెగాం గ్రామానికి చెందిన రైతు అంజయ్య ఇటీవల మృతి చెందడంతో రూ.5 లక్షల విలువ చేసే ప్రమాద బీమా మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకుడు విజయ్ అందజేశారు. అదేవిధంగా చిన్నకొడప్‌గల్‌కు చెందిన రైతు బాలయ్య మృతి చెందగా బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు, బుర్నపూర్‌లో సాయిలు రైతు కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల విలువ చేసే బీమా మంజూరు పత్రాలను అందజేశారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

నాగిరెడ్డిపేట: మండలకేంద్రం గోపాల్‌పేటలో సోమవారం ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, సర్పంచ్ వంజరి సునీత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18 ఏళ్లు పూర్తయిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మాధవి, గోపాల్‌పేట ఉప సర్పంచ్ దుర్గేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు షాహిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు కోరారు. మండలంలోని శాబ్దిపూర్ లెఫ్ట్ తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకటి తదితరులు పాల్గొన్నారు.


అద్దాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

సంక్షిప్తం

చెక్‌పోస్టు ఏర్పాటుకు తీర్మానం

ఎల్లారెడ్డి: మండలంలోని మోతెలో మొబైల్ చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని పాలకవర్గం తీర్మానం చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి దూమ్‌డా నాయక్ తెలిపారు. చైర్మన్ కాశి నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సిద్ధిరాంరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ సత్యానారాయణ, సొసైటీ చైర్మెన్ నర్సింలు పాల్గొన్నారు.

ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ

బాన్సువాడ రూరల్: మండలంలోని దేశాయిపేట్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు సోమవారం అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, హెల్త్ హైజీన్ తదితర అంశాలపై ఇన్‌స్ట్రక్టర్లు శంకర్ శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల హెచ్‌ఎం రామక్రిష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ వలంటీర్ ప్రవళిక తదతరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాల తనిఖీ

బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో ఉన్న బీఎస్సీ నర్సింగ్ కళాశాలను సోమవారం ఢిల్లీకి చెందిన ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ అధికారులు తనిఖీ చేశారు. కళాశాలలోని మౌళిక వసతులు, విద్యావిధానం, హాస్టల్, ఆస్పత్రిని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.

డిమాండ్లు పరిష్కరించాలి


సదాశివనగర్‌లో సమ్మె చేస్తున్న పంచాయతీ కారోబార్లు, బిల్ కలెక్టర్లు

సదాశివనగర్/నాగిరెడ్డిపేట: ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్లు డిమాండ్ చేశారు. తమకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా హోదా కల్పించాలన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే 10వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్‌కు పంచాయతీల్లో పని చేస్తున్న కారోబార్లు నోటీ ఇచ్చారు.

క్లుప్తంగా

ఓటు నమోదుపై అవగాహన కల్పించాలి



ఎల్లారెడ్డిరూరల్: ఏప్రిల్ ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీను సూచించారు. సోమవారం ఆయన స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

అతివేగంగా వాహనాలు నడిపితే చర్యలు



పిట్లం: అతివేగంగా వాహనాలు నడిపే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని ఎస్సై విజయ్‌కొండ పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. సోమవారం స్థానిక జాతీయ రహదారిపై అతి వేగంగా వెళ్లే వాహనాలను స్పీడ్ గన్ కెమెరాతో గుర్తించి జరిమానా విధించారు. వేగ నియంత్రణ కోసం జాతీయ రహదారిపై స్పీడ్ గన్ కెమెరా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

తృటిలో తప్పిన ప్రమాదం



బాన్సువాడ రూరల్: మండలంలోని సోమేశ్వర్ గ్రామ శివారులో ప్రధాన రహదారిపై సోమవారం కారు బోల్తా పడింది. కారు నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సర్పంచ్ పద్మ మొగులయ్య తెలిపారు.

అప్రెంటిషిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్: సాంకేతిక కోర్సులు చేసిన నిరుద్యోగ గిరిజన యువకులు శిక్షణ, ఉద్యోగ అవకాశాల కోసం ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా(పీఎంఎన్ఏఎం)కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న గిరిజన నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

17 నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు



భిక్కనూరు: భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వరాలయంలో 17 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యు లు తీర్మానించారు. సోమవారం సర్పంచ్ తున్కి వేణు, ఆలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



కామారెడ్డి రూరల్: మండలంలోని శాబ్దిపూర్ నుంచి గర్గుల్ వరకు రూ. 2.47 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిదుర రమాదేవి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకటి, మాజీ జెడ్పీటీసీ నిమ్మ మోహన్ రెడ్డి, నితీష్‌రెడ్డి, లక్ష్మన్‌నాయక్, సర్పంచ్‌లు చింతల రవితేజ గౌడ్, పస్తం యాదమ్మ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

చందూర్ ఎత్తిపోతల పైప్‌లైన్ పనులు ప్రారంభం

రుద్రూర్: చందూర్ ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వర్ని మండలంలో నాన్ కమాండ్ ప్రాంతానికి సాగు నీరు అందించడానికి సిద్ధాపూర్ రిజర్వాయర్‌తో పాటు జాకోర, చందూర్, చింతకుంట ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తున్నామని అన్నారు. జాకోర, చందూర్, చింతకుంట ఎత్తిపోతల పథకాలతో పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, సిద్ధాపూర్ రిజర్వాయర్ ద్వారా మరో 15 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని పేర్కొన్నారు.